మేడ్చల్ మున్సిపాలిటీ కార్యాలయంలో .. గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

వెంకటాపురం డివిజన్ రాజీవ్‌గాంధీ బస్తీలో జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో జెండావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు, డీసీ, నేతలు

మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కోర్టులో పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి బీఆర్ మధుసూదన్‌రావు

కాప్రా సర్కిల్ కార్యాలయంలో జెండావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డీసీ ముకుందరెడ్డి, కార్పొరేటర్లు

రెపరెపలాడిన ముప్పన్నెల జెండా

- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు
- స్వాతంత్ర్య సమర యోధుల వేషధారణలో అలరించిన చిన్నారులు
- సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాల ఆలాపన

మేడ్చల్ జోన్ బృందం, జనవరి 26: నియోజకవర్గ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రైవేట్, ప్రభుత్వ కార్యాలయాలు, కూడళ్లు, పాఠశాలల్లో ముప్పన్నెల జెండా ను ఎగురవేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జాతిపిత గాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు స్వాతంత్ర్య సమర యోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు. మేడ్చల్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో..

మల్కాజిగిరి, జనవరి 26: ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఎమెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గణతంత్ర దినోవత్సం సందర్భంగా మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్ల పరిధిలో జాతీయ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. సర్కిల్ కార్యాలయాల్లో రాజు, శ్రీనివాస్ రెడ్డి, డివిజన్‌లలో కార్పొరేటర్లు సునీతరాము యాదవ్, మీనాఉపేందర్ రెడ్డి, శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, జితేంద్రనాథ్, సునీత యాదవ్, రాజ్యలక్ష్మి, శ్రవణ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఉప్పల్ నియోజకవర్గంలో..

ఉప్పల్ జోన్ బృందం: ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు, డీసీ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే ఉప్పల్ ప్రెస్‌క్లబ్, మల్లాపూర్‌లోని ఎలిఫెంట్ చౌరస్తాలో ఎమ్మెల్యే జాతీయ జెండా విష్కరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డీసీ శ్రీనివాసు, రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు శాంతిసాయిజెన్ శేఖర్, బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్, రమణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

☛ జీహెచ్ఎంసీ కాప్రాసర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు సర్కిల్ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే కార్పొరేటర్లు, నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు స్వర్ణరాజు, సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్‌రెడ్డి, బొంతు శ్రీదేవి యాదవ్, ప్రభుదాస్, దేవేందర్‌రెడ్డి, శాంతిసాయిజెన్ శేఖర్, మాజీ కార్పొరేటర్లు జి.శ్రీనివాస్‌రెడ్డి, అంజయ్య, పావనీ మణి పాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు

సీఆర్‌పీఎఫ్ పాఠశాలలో జెండాను ఆవిష్కరిస్తున్న డీఐజీపీ అనిల్‌మింజ్, ప్రిన్సిపాల్ డి. అపర్ణ తదితరులు

ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో..

పోచారం మున్సిపల్ కార్యాలయంలో..

రామంతాపూర్‌లో జెండావిష్కరణలో మాజీ కార్పొరేటర్ జ్యోత్స్నానాగేశ్వర్‌రావు

చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం ఆధ్వర్యంలో ..

మేడ్చల్ ఎంపీపీ కార్యాలయంలో.. పాల్గొన్న జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు

నాగారం మున్సిపాలిటీలో.. పాల్గొన్న చైర్మన్ చంద్రారెడ్డి, కమిషనర్ రాజేందర్‌కుమార్, కౌన్సిలర్లు, అధికారులు

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో.. పాల్గొన్న మేయర్ వెంకట్ రెడ్డి, కమిషనర్, కార్పొరేటర్లు

జవహర్‌నగర్‌లో జెండాను ఎగురవేస్తున్న కమిషనర్ రామలింగం, మేయర్ మేకల కావ్య, కార్పొరేటర్లు

బోడుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో జెండావిష్కరణలో పాల్గొన్న మేయర్ బుచ్చిరెడ్డి, కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో.. పాల్గొన్న చైర్‌పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ రాములు, కౌన్సిలర్లు

అల్వాల్ డివిజన్‌లో.. వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి తదితరులు

నేరేడ్‌మెట్ డివిజన్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి

గౌతంనగర్ డివిజన్‌లో జెండావిష్కరణలో పాల్గొన్న కార్పొరేటర్ సునీతరాము యాదవ్

కీసర ఎంపీడీవో కార్యాలయం వద్ద .. జెండావిష్కరణలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు

మాదిరెడ్డి ముత్యంరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

ముత్యంరెడ్డి సేవలు మరువలేనివి

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 26: దమ్మాయిగూడ మాజీ సర్పంచ్ మాదిరెడ్డి ముత్యంరెడ్డి సేవలు మరువలేనివని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీతాశ్రీకాంత్ గౌడ్ అన్నారు. ముత్యంరెడ్డి 20వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నానునాయక్, సుజాత, హేమలత, స్వప్న, మౌనిక, వెంకటరమణ, రమేశ్‌గౌడ్, శ్రీహరి గౌడ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, హరిగౌడ్, కార్తిక్‌గౌడ్, నరహరి రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, నరేశ్ పాల్గొన్నారు.

CAUTION NOTICE

"The general public are hereby informed that, the husband of my client namely Smt. E.Swarupa and father of my clients Smt. B.Navaneetha, Smt. G.Sharada and Erra Vamshi Goud, namely Late Erra Krishna, who died intestate on 31-12-2020, filed a suit i.e., OS No.38 of 2018 as a plaintiff No.2 along with plaintiff No.1, for cancellation of Regd., Sale Deed doc.,No.243/2015, dated. 23-01-2015 stands in the name of defendants No.1&2 namely Smt. M.Soumya & M. Balakirshna and for permanent injunction in respect of the land in Sy. No.676 and 677, admsg., Ac.2-10 gts and Ac.0-38 guntas respectively, situated at Kapra Village & Mandal, Medchal Malkajgiri District, TS and the Hon'ble 16th Addl., District & Session Judge at Malkajgiri, Medchal Malkajgiri District, TS,was pleased to pass ad-interim injunction by order dated.10-04-2019 in IA No. 159 of 2018 & IA No.160 of 2018 by restraining them from interfering with their peaceful possession and from alienating the said property till the disposal of main suit and the same is in force as on today. After demise of Sri Erra Krishna, my clients being his legal heirs, have filed IA's for impleading them in the said suit, to protect the rights and interest of the deceased plaintiff No.2 and the same are pending for adjudication before the Hon'ble Prl., District & Session Judge-cum-Family Court, at Malkajgiri, Medchal-Malkajgiri District, TS. But recently my clients reliably learnt that the defendants No.1 & 2 in the said suit, fraudulently and by suppression of subsisting of ad-interim injunction order dated.10-04-2019, obtained instant TS-bPASS Draft Lay-out vide Lr. No. 004420/GHMC2205/LBN1/2023-LO, dated. 22-04-2023 and applied for building permission vide File No.001365/ GHMC.0680/ LBN1/2023-BP, dated.08-02-2023 and by violating the ad-interim injunction orders, making hectic attempts to dispose the plots for illegal monetary gains and my clients have already lodged complaints with the concerned authorities. Hence my clients hereby warns that if any person or persons enters in to any transactions in respect of the above mentioned lands with the defendants No.1 & 2 in OS No.38 of 2018 and with anybody, will be invalid and not binding up on my clients and they will be responsible for their own risk."

Sd/- BETHI VENKATESHWARLU
Advocate, High Court
H.No. 3-2-274/1, Mothi Market,
Nimboliadda, Hyderabad, TS-27.
Cell. No. 9440025424.

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

కేశ్వాపూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

శామీర్‌పేట, జనవరి 26 : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండలం కేశ్వాపూర్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంద స్వామి ముదిరాజ్, వెంకటేశ్, కర్ణాకర్, గ్రామస్తులు, బీఆర్ఎస్ శ్రేణులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో కార్ ర్యాలీ

ఉప్పల్, జనవరి 26: ఉప్పల్‌లోని డీఎస్ఎల్ మాల్ ఆవరణలో శుక్రవారం వింటేజ్ కార్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ రకాల మాడల్స్‌కు చెందిన 12 కార్లు ర్యాలీలో పాల్గొన్నాయి. ఈ మేరకు 5 కేఎం ర్యాలీ చేపట్టారు. వీటిలో 1949కు చెందిన లండన్ మాడల్ కారు మారిస్ మినార్, 1944కు చెందిన ఫోర్డ్ జీపు, 1975కి చెందిన వోక్స్‌వాగన్ బీట్లే, 1986కి చెందిన మార్సిడెస్ బెంజ్, 1949 మాడల్ ద ప్లేమౌత్

డీలెక్స్, 1934 మాడల్ ప్లేమౌత్, 1978 మాడల్ అమెరికన్ జీపు, 1949 మాడల్ స్టాండర్డ్ హెరాల్డ్, 1944 మాడల్ ఫోర్డ్ మాడల్ టీ, 1956 మాడల్ డోడ్‌గే కింగ్స్‌వే, తదితర మాడల్స్ కార్లు 5కే రన్‌లో ఆకట్టుకున్నాయి.

ఈసీఐఎల్ ఆవరణలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో భాగంగా జెండాను ఎగురవేస్తున్న చైర్మన్, ఎండీ అనురాగ్ కుమార్ తదితరులు

కాప్రా తహసీల్ కార్యాలయంలో జాతీయ జెండావిష్కరణలో పాల్గొన్న తాసీల్దార్ ఎస్.ఏ.మతీన్, కార్పొరేటర్ స్వర్ణరాజు, అధికారులు, సిబ్బంది

నాచారంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయి జెన్‌శేఖర్ , నాయకులు

ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

ఘట్‌కేసర్,జనవరి 26 : ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ అధ్యక్షుడిగా కొండకళ్ల నర్సింహ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా నామాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుర్రం రమేశ్, జాయింట్ సెక్రటరి సళ్లూరి నర్సింగ్‌రావు, కోశాధికారి లంబ రాజు, కమిటీ సలహదారులు వేముల గోవింద్‌రాజు, కుంట్లోళ్ల యాదగిరి ఎన్నికయ్యారు. ఎన్నికైన కమిటీ సభ్యులను టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరాంరెడ్డి సన్మానించి అభినందించారు.

విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

పీర్జాదిగూడ, జనవరి 26: విద్యారంగంలో వస్తున్న శాస్త్ర, సాంకేతిక మార్పులను తెలుసుకుని విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ కే.ఎస్.ఎన్.వీ సుబ్బారావు అన్నారు. శుక్రవారం పీర్జాదిగూడలోని అరోరా పీజీ కళాశాలలో ఎంబీఏ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆద్యాంత్ -2024-25 మేనేజ్ మెంట్ మీట్‌కు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకత బయటకు వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ బయోటిక్ జెనిటిక్ ఫౌండర్ రంగనాథ్, మెకానిక్ చిత్ర బృందం, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శుభప్రద, సంతోష్, సుందరం, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతి

మల్కాజిగిరి, జనవరి 26: గుర్తు తెలియని మహిళ మృతి చెందిన ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. సంతోషిమాత నగర్ కాలనీలో ఉన్న దేవాలయం వద్ద నిత్యం భిక్షాటన చేస్తున్న మహిళ మృతి చెందినట్లు స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ దవాఖాన మార్చురీకి తరలిచారు.

శిల్పారామంలో నృత్యప్రదర్శనలు

ఉప్పల్‌లోని శిల్పారామంలో శుక్రవారం రిపబ్లిక్ డే సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నృత్య కిన్నెర సంస్థ నాట్య గురువులు డాక్టర్ ఉషాగాయత్రి శిష్యబృందం 'స్వేచ్ఛా భారతి'నృత్యరూపకం ప్రదర్శించారు. స్వాతంత్ర్య సమరం తెలిపే ఘట్టాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వాసవికుమారి, నీరజ, ఆశ్రిత, దీపిక, లక్ష్మి, సహస్ర, దీక్షిత, తదితరులు పాల్గొన్నారు. – ఉప్పల్, జనవరి 26

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఘట్‌కేసర్, జనవరి 26 : పోచారం మున్సిపాలిటీ పరిధి..నారపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని చౌదరిగూడ,మక్త,కొర్రెముల,వెంకటాపూర్, నారపల్లి ప్రాంతాల్లో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ వి.ప్రదీప్‌కుమార్ తెలిపారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంస్కృతి టౌన్‌షిప్ ప్రాంతంలో విద్యుత్ మరమ్మతుల కారణంగా సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ పేర్కొన్నారు.

యాద్గార్‌పల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో...

కీసర: యాద్గార్‌పల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ 33/11కేవీ పరిధిలో మరమ్మతుల నేపథ్యంలో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్‌ను నిలిపివేస్తున్నామని కీసర విద్యుత్ ఏఈ మురళీకృష్ణ తెలిపారు. చీర్యాల్‌లోని 11కేవీ పరిధిలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4గంటల వరకు చీర్యాల్, వికలాంగుల కాలనీ, సాయినగర్ కాలనీల్లో సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని అధికారులు పేర్కొన్నారు.

నాగారం పరిధిలో..

మేడ్చల్ కలెక్టరేట్: చక్రీపురం సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం నాగారం పట్టణంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ కామేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని శిల్ప నగర్, మోడీ కాలనీ, లావణ్య ఎన్‌క్లేవ్, ప్రగతి ఎన్‌క్లేవ్, చక్రధర ఎన్‌క్లేవ్, బాబురెడ్డి కాలనీ, లోటస్ కాలనీ, లక్ష్మీనగర్, వికాస్ నగర్, సాయిశివ నగర్, సత్యనారాయణ కాలనీ, వెంకట్‌రెడ్డి కాలనీ, సాయివెంకటాద్రి కాలనీ, ఎస్సీ కాలనీ, బీబీసీ కాలనీ, సాయిసంజీవ నగర్, శ్రీనివాస్ నగర్, అన్నపూర్ణ ఎన్‌క్లేవ్, ప్రభాకర్ ఎన్‌క్లేవ్, ఓంసాయి నగర్, ఉషోదయ కాలనీ, రేణుక ఎల్లమ్మ కాలనీ, ఎస్వీ నగర్, పీఎంఆర్ ఎన్‌క్లేవ్, వెంకటాద్రి కాలనీ, మామిళ్ల నారాయణ కాలనీ, వీఎస్ఎన్ గార్డెన్, బ్రహ్మయ్య కాలనీ, ఈశ్వర పురి కాలనీ, సాయినివాస్ నగర్, జీపీ కాలనీ, సాయి శుక్ల కాలనీ, సింహపురి కాలనీ, ఓల్డ్‌విలేజ్, వికాస్ నగర్, వెంకటేశ్వర కాలనీ, మధుర నగర్, దుర్గయ్య నగర్, దత్తాత్రేయ కాలనీ, తారాపురి కాలనీ, విజయ్ పురి కాలనీ, బాబుజీ నగర్, మల్లిఖార్జున నగర్, హనుమాన్ నగర్, భవానీ నగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ గౌతమ్ నుంచి ఉత్తమ అవార్డును అందుకుంటున్న శామీర్‌పేట వ్యవసాయ అధికారి సీహెచ్.రమేశ్

వ్యవసాయ అధికారికి ఉత్తమ అవార్డు

శామీర్‌పేట, జనవరి 26: వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు, ప్రజలకు అందించిన సేవలను గుర్తించి జిల్లా యంత్రాంగం శామీర్‌పేట మండల వ్యవసాయ అధికారి సీహెచ్.రమేశ్‌కు గణతంత్ర వేడుకల్లో భాగంగా ఉత్తమ పురస్కారంతో సన్మానించారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. వ్యవసాయ శాఖ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు రైతుబంధు, రైతుబీమా, పంట నమోదు కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయడం, రైతులకు ఎరువులు, విత్తనాలు ఎటువంటి కొరత లేకుండా అందుబాటులో ఉంచడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా యాదాద్రి భువనగిరి జిల్లా, రాజాపేట మండలం, చల్లూరు గ్రామమునకు చెందిన సర్వే నెం.322 పై కోర్టు కేసులు ఉన్నవి.

1) భువనగిరి కోర్టులో OS No.17 of 2020
2) భువనగిరి కోర్టులో OS No.18 of 2020

మరియు ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నది, ధరణిలో ఈ సర్వే నెం.322 నిషేదిత భూముల జాబితాలో ఉన్నది. కావున ఈ సర్వే నెంబరులో ఇండ్ల ప్లాట్లు కొనుగోలు మరియు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సర్వే నెం. 322 చల్లూరు గ్రామము, రాజాపేట మండలం, యాదాద్రి భువనగిరి జిల్లాలో, SALVO EXPLOSIVES and CHEMICALS PVT LTD వారు DTCP నుండి TLP No.14/2023/H తీసుకున్నారు. ఈ TLP Number Telangana High Courtలో WRIT Petition No.24131 of 2023 వివాదములో ఉన్నది మరియు ఈ సర్వే నెం. 322 ధరణిలో నిషేదిత జాబితాలో ఉన్నది. కావున ఈ TLP నుండి ఇండ్ల ప్లాట్లు కొనుగోలు/ మరియు ఎటువంటి లావాదేవీలు జరుపవద్దు అని యావత్తు ప్రజానీకానికి తెలియజేయుచున్నాము.

M.PRATHEEK REDDY
High Court Advocate, Jubilee Hills, Hyderabad. Ph : 9666399930